# లక్ష్మీనరసింహుడికి సుప్రభాత సేవ



యాదగిరిగుట్టలో స్వామి, అమ్మవార్ల తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు శనివారం సుప్రభాత సేవోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మీ ముహూర్తంలో స్వామి వారి ఆలయాన్ని తెరిచారు. సుప్రభాత సేవతో అర్చకులు స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. స్వామివారికి సుదర్శన నారసింహ హోమం జరిపారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లకు ఉదయం సుదర్శన నారసింహ హోమం జరిపారు. అనంతరం మొదటి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవ నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు నిర్వహించారు. స్వామివారిని సుమారు13 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.21,74,655 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ గీత, అనువంశికధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాల సంక్షేమం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



రామన్నపేట : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన ఎరుకుల సంఘం నాయకులు, కొమ్మాయిగూడెంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్లు బుడ్డ నర్సింహ, యాదయ్య, మల్లేశం, మన్నెం అశోక్‌రెడ్డి, ఎర్ర కిరణ్, శ్యామల గణేశ్, ఏలూరి మత్స్యగిరి, బెల్లి నాగరాజు, యాదయ్య, కోనేటి నర్సింహ, దేవసరి యాదయ్య ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, బందెల రాములు, ముక్కాముల దుర్గయ్య, సాల్వేరు అశోక్, దండుగుల సమ్మయ్య, లవణం ఉపేందర్, కొమ్మాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీశైలం, గురజాల రాంరెడ్డి, బాలగోని గణేశ్, మోటె రవీందర్, రేపాక లింగస్వామి, అంబాల అశోక్, కొండగడప చింటు, బాతక మహేశ్ పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన జమాండ్ల నర్సిరెడ్డి, బాణావత్ రాజు, మహల్దార్ శ్రీకాంత్ తదితరులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అన్ని రంగాల అభివృద్ధే లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



దేవరకొండలోని 1వ వార్డుకు చెందిన వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 11 : సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 1వ వార్డులో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేశ్‌నాయక్, హన్మంత్‌వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, నాయకులు నీల రవికుమార్, రమావత్ రమేశ్, మహ్మద్ రైస్, జింకల లింగయ్య పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము(చందంపేట) : బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయంతో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లికి చెందిన 10 కుటుంబాలు వడ్త్య రమేశ్‌నాయక్, నాయిని సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, కేతావత్ పూల్‌సింగ్‌నాయక్, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, హనుమానాయక్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : బీఎస్పీ మండలాధ్యక్షుడు ధర్మాపురం శ్రీనివాస్ మంత్రి కేటీఆర్ సమక్షంలో శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు.

దేవరకొండ రూరల్ : మండలంలోని బండ తండా, కర్నాటిపల్లి నుంచి సుమారు 200మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిషన్‌నాయక్, శివరాం, లచ్చు, లక్ష్మణ్‌నాయక్, సేవానాయక్, శంకర్, శ్రీను, సందీప్, రాము, కల్యాణ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి : ఎమ్మెల్యే పైళ్ల

- కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

బీబీనగర్, నవంబర్ 11 : బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముగ్దుంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బండారి బాలనరసింహ, డప్పు లక్ష్మీబాలరాజుతోపాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. మున్ముందు మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచ్ పిస్క లక్ష్మి, ఉప సర్పంచ్ శెట్టి నరేశ్, నాయకులు ఆకుల ప్రభాకర్, వెంకటనర్సింహ, మట్ట గోపి, ఒగ్గు పాండు, పాదం శ్రీరాములు, బాలనర్సింహ, మట్ట శ్రీను, వెంకటేశ్, నరేశ్, గణేశ్, రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.




కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల నేతలు బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట, నవంబర్11: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి మద్దతుగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి చెందిన 50 మంది మైనార్టీ నాయకులు, 50 మంది యువజన విభాగం, 40 మంది ఆటో కార్మిక కుటుంబాలు, ఆలేరు మండలం టంగుటూరుకు చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, 50 మంది కురుమ సంఘం నాయకులు, తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు నిండు మనసుతో బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నాయని, వారి మాటలను నమ్మవద్దని సూచించారు. నిరంతర అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టంగుటూరు ఎంపీటీసీ జూకంటి అనూరాధ, ఉప సర్పంచ్ నీల రామన్న, వార్డు సభ్యుడు జాలపు శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి అశోక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రవణ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు పాపట్ల నరహరి, ఎండీ బాబు, ఎండీ యాకూబ్, చామల ఉదయ్‌చందర్, గట్టు తేజస్వీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

# ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో చేరికలు

కోదాడటౌన్, నవంబరు 11 : మండలంలోని ఎర్రవరం గ్రామం నుంచి వేమూరి వరప్రసాద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన 30 కుటుంబాలు, నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీ నుంచి కోదాడలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతోపాటు నియోజకవర్గ అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.